# మంచిర్యాల జిల్లాలో విషాదం

-అప్పుల బాధతో పురుగుల మందు తాగిన కుటుంబం

-ముగ్గురు మృతి... మరొకరి పరిస్థితి విషమం

మంచిర్యాల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్11: అప్పుల బాధతో ఓ కుటుంబం పురుగుల మందు తాగటంతో ముగ్గురు మృతి చెందగా.. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన మంగళవారం జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేటలో మంగళవారం చోటు చేసుకున్నది. మొండయ్య (55) అనే రైతు అప్పుల బాధతో భార్య శ్రీదేవి (50), కూతురు చైతన్య (22), కొడుకుతో కలిసి పురుగుల మందు తాగారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

# ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామ రక్ష

-ప్రతి సంక్షోభంలోనూ అవకాశాలు

-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్11 : ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు.

# వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి



2వ పేజీలో...

## కోర్టులను సూచించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్11: వరకట్న వేధింపుల కేసుల్లో కోర్టులు అప్రమత్తంగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, భర్త తరపు వారిని ఇరికించే ధోరణులు కనిపిస్తున్న నేపథ్యంలో చట్టాన్ని దుర్వినియోగం, అమాయక కుటుంబ సభ్యులు అనవసర ఇబ్బందులు పడకుండా జాగ్రత్తపడాలని చెప్పింది. ఫ్యామిలీ వివాదాల కారణంగా తలెత్తే క్రిమన్ కేసుల్లో నిర్దిష్ట ఆరోపణలు లేకుండా కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించడాన్ని ప్రారంభంలోనే అడ్డుకోవాలని జస్టిన్ బీవీ నాగరత్న, ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది.



-ఐదు వందల మందికి ఒక సర్వేయర్

-31వ నాటికి పరిశీలన పూర్తి చేయాలి

-సామాజిక సర్వేకు తుదిగడువు 13వ తేదీ

-14న సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో సహపంక్తి భోజనం

-15,16 తేదీల్లో జరిగే గ్రూప్ -2 పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు

-కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ, హౌసింగ్. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

3వ పేజీలో...

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్లు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 11: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ ,హౌసింగ్. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన , గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ, మెస్ ఛార్జీలపెంపు, సామాజిక సర్వే తదితర అంశాలపై బుధవారం సచివాలయం నుంచి ముఖ్యమంత్రి సలహా దారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

## కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్



2వ పేజీలో...

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్11 : 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌ను సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉన్నది.



2వ పేజీలో...

# సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా నాగబాబు..!

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్11: ప్రముఖ నటుడు, మెగా బ్రదర్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో కీలక పదవి వరించిన విషయం తెలిసిందే. ఏపీ కేబినెట్‌లో ఆయనకు చోటు లభించింది. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు రెండు రోజుల క్రితం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఏ మంత్రిత్వ శాఖ కేటాయిస్తారనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం అటు సినీ, ఇటు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# కాజీపేట స్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం

2వ పేజీలో...

## రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ, డిసెంబర్11: కాజీపేట రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో బుధవారం ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ విషయాన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నామన్నారు. దాంట్లో కాజీపేట రైల్వే స్టేషన్ కూడా ఉన్నట్లు చెప్పారు. తెలంగాణకు రైల్వే నిధుల కేటాయింపు పెంచినట్లు మంత్రి చెప్పారు. ఆ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో 5336 కోట్లు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. యూపీఏ పాలన సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి కూడా ఆ స్థాయిలో నిధులు రాలేదన్నారు.

# ప్రజలు కోరుకుంటే

-ఇంటెలిజెన్స్‌పై చట్టాలు తేస్తాం

-కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్11 : ఒకవేళ దేశ ప్రజలు కోరుకుంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై చట్టాలను రూపొందిస్తామని కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇవాళ లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అకోలాకు చెందిన బీజేపీ ఎంపీ అనుప్ ధోత్రి ఆ ప్రశ్న వేశారు. కీలక రంగాల్లో ఏఐ డెవలప్మెంట్ గురించి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వెల్లడించాలని ఆయన కోరారు. ఆ ప్రశ్నకు సమాధానంగా కావాలంటే ఏఐ చట్టాలను తీసుకువస్తామని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. నైపుణ్యాభివృద్ధి గురించి మాట్లాడుతూ.. టెక్నాలజ అంటే పేద ప్రజలు వాడేది కాదు అన్నట్లు కాంగ్రెస్ వ్యవహరించిందని మంత్రి పేర్కొన్నారు. నైపుణ్య శిక్షణ కోసం 8.6 లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నట్లు, దేశవ్యాప్తంగా టెక్నాలజీని ప్రజాస్వామ్య పరచడమే ప్రధాని మోదీ ఉద్దేశమని మంత్రి వైష్ణవ్ చెప్పారు.

బాధ భరించలేక ఉసురు తీసుకోవడంతో పలువురు కన్నీటి పర్యంతయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోర్టులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

ప్రమాదకర ఆయుధాలతో, కరెంట్ షాక్‌లతో టార్చర్ పెట్టారన్న కేసులో సంజీవ్ భట్‌ను నిర్దోషిగా గుజరాత్‌లోని పోర్‌బందర్ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఇటీవల ప్రకటించింది. ప్రాసిక్యూషన్ సందేహింపజాలని సాక్ష్యాధారాలు చూపలేక పోయిందని, ఒక ప్రభుత్వ అధికారి ప్రాసిక్యూషన్‌కు సరైన అనుమతి తీసుకోలేదని కోర్టు తప్పుబట్టింది. కాగా రెండున్నర దశాబ్దాలకు పైన తనపై నమోదైన అభియోగాలు తప్పుడువని నిరూపించుకోడానికి పోలీస్ అధికారి భట్ పడ్డ వ్యయప్రయాసలు, ఎదుర్కొన్న మానసికవ్యధ మాటల్లో చెప్పలేం. ఇక్కడితోనే న్యాయ పోరాటం ఆగిపోయిందని, భట్ పూర్తిగా బయటపడ్డారనుకోవడానికి వీల్లేదు. ఎంతటి వారినైనా బీజేపీ కేసుల్లో ఎలాఇరికిస్తుందో భట్ కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే అర్థమవుతుంది. 1994లో ఆర్‌డిఎక్స్, ఇతర భయంకర అక్రమ ఆయుధాల ల్యాండింగ్‌పై పోలీసులు 22 మందిపై టాడా కేసు పెట్టి అరెస్ట్ చేశారు. అహ్మదాబాద్ సబర్మతి జైలులో ఉన్న నరన్ జాదవ్, ఇతర నిందితులను 1997లో పి.టి. వారెంట్‌పై పోర్‌బందర్‌కు విచారణకై తరలించారు. అక్కడ పోలీస్ కస్టడీలో నేరం ఒప్పుకోవాలంటూ ఎస్పిగా ఉన్న భట్, కానిస్టేబుల్ వాజుభాయి చౌ తమను



టార్చర్ చేశారని నిందితుడు నరన్ జాదవ్ మేజిస్ట్రేట్కు ఫిర్యాదు చేశాడు. విచారణ తరువాత 2013లో భట్, చౌలపై ఎఫ్ఐఆర్ నమోదుకు మేజిస్ట్రేట్ ఆదేశించారు. తీర్పు వచ్చేలోపు కానిస్టేబుల్ చౌ చనిపోయాడు. టాడా కేసులోని నిందితుడి ఫిర్యాదుపై ఇన్నేళ్లు ఒక ఐపిఎస్ అధికారిపై కేసు నడవడం స్థానిక బీజేపీ ప్రభుత్వ ప్రోద్బలం లేకుండా అసంభవం. 61 సంవత్సరాల మాజీ ఐపిఎస్ మరో రెండు కేసుల్లో శిక్ష పడి రాజ్‌కోట్ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. ఇవి కూడా బీజేపీ వెనుకుండి బనాయించిన కేసులే. ంజీవ్‌భట్‌పై బీజేపీకి ఎందుకంత కక్షనో అర్థం కావాలంటే కాస్త వెనక్కి వెళ్లాలి. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం 1990లో ఎల్‌కె అద్వానీ చేపట్టిన దేశవ్యాప్త రథయాత్రను నిలిపేశాక గుజరాత్‌లో పెద్దఎత్తున మత ఘర్షణలు రేగాయి. జామ్‌జోధ్‌పూర్ బంద్‌లో ఘర్షణలు సృష్టిస్తున్న 150మందిని పోలీస్ అధికారిగా ఉన్న భట్ అదుపులోకి తీసుకున్నారు. వారిని విడిచిపెట్టాక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు చనిపోయారు. దాన్ని లాకప్ మరణంగా చిత్రీకరించడంతో ఆ కేసులో భట్ జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. రాజస్థాన్‌కు చెందిన ఒక లాయర్‌ను 1996లో డ్రగ్స్ కేసులో ఇరికించిన కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నారు. 2002లో గుజరాత్ మత ఘర్షణల విషయంలో అబద్ధపు సాక్ష్యాలు సృష్టించారన్న కేసులో సామాజిక ఉద్యమకారిణి తీస్తా సెతల్వాడ్, నాటి డీజీపీ శ్రీకుమార్‌తో పాటు భట్ కూడా నిందితుడు. అన్నింటికీ మించి 2002లో గోద్రా అనంతర మారణకాండకు అప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ ప్రమేయం ఉందని భట్ అఫిడవిట్ ఇవ్వగా సిట్ తోసిపుచ్చింది. ఈ కోపంతో భట్‌ను ఏవో సాకులు చెప్పి సర్వీస్ నుంచి 2015లో గుజరాత్ ప్రభుత్వం సస్పెండ్ చేయగా, కేంద్రహోం మంత్రిత్వశాఖ ఏకంగా సర్వీస్ నుంచి తొలగించింది. న్యాయంకోసం భట్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. బీజేపీ, మోడీ తో పెట్టుకుంటే ఇలా ఉంటుందని భట్ జీవితం ద్వారా తెలుస్తుంది. పైశాచికంగా సామూహిక లైంగికదాడికి గురై, కుటుంబాన్ని కోల్పోయిన బిల్కిస్‌బానో కేసులో శిక్ష అనుభవిస్తున్న ముద్దాయిలకు క్షమాభిక్ష పెట్టగలరు. భీమాకోరేగావ్ వంటి కేసుల్లో ఏళ్లకు ఏళ్లు బెయిల్ రాకుండా అడ్డుకోగలరు. తమ దారికి రాని భట్ వంటి అధికారులను వేధించగలరు. ఇదెక్కడి ధర్మం...ఇదెక్కడి నీతి!

## అనంతపురంలో నాగుపాము హల్‌చల్



**అనంతపురం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్11:** అనంతపురం నగర శివారుల్లోని టీవీ టవర్ సమీపంలో ఓ మందుబాబు నాగుపాముతో ఆటలాడుతూ హల్‌చల్ చేశాడు. కదిరి-అనంతపురం హైవే పక్కన కూర్చొని పామును చేతిలో పట్టుకోవడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. పాము పడగ విప్పగా చేత్తో అటూ ఇటూ ఆడిస్తూ పట్టుకున్నాడు. మెడలో వేసుకుని అటూ ఇటూ తిరిగాడు. దగ్గరకు వస్తే పాము విసిరేస్తానంటూ స్థానికులను భయపెట్టాడు. అయినా ఆ పాము ఇతడిని కాటు వేయకపోవడం గమనార్హం. ఇంతలో కొంత మంది మందుబాబును మందలించి పామును సమీపంలోని చెట్లపొదల్లోకి విడిచి పెట్టేలా చేయించారు.

## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్



**మొదటిపేజీ తరువాయి...**

బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మాడ్యుల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి.. ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది. ప్రస్తుతం విశ్వంలో ఒకే స్పేస్‌స్టేషన్ ఉన్నది. దీన్ని నానా అనేక దేశాల సహకారంతో నిర్మించింది. ప్రస్తుతం చైనా సైతం సొంతంగా ఇంటర్‌నేషనల్ స్పేస్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నది. భారత్ సైతం బీఎస్ఏని నిర్మిస్తే మూడోదేశంగా నిలువనున్నది. ఈ స్టేషన్‌కు భారత అంతరిక్ష కేంద్రంగా నామకరణం చేశారు. ఇది భవిష్యత్తులో అంతరిక్ష యాత్రల కోసం మైక్రోగ్రావిటీ, మానవ ఆరోగ్యం, లైఫ్ సస్టెయినింగ్ టెక్నాలజీస్‌పై అధ్యయనానికి అనుమతి ఇస్తుంది. అమెరికా, చైనా దేశాలు ఇప్పటికే తమ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపుతున్నాయి. తాజాగా ఆ జాబితాలో భారత్ పేరు సైతం చేరనున్నది. ఈ ప్రాజెక్ట్ లక్ష్యం యువ శాస్త్రవేత్తలను ప్రేరేపించడంతో పాటు అంతరిక్ష రంగంలో కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించడం. చంద్రయాన్-1తో చంద్రుడిపై తొలిసారిగా నీటి జాడలను గుర్తించింది. ఆ తర్వాత చంద్రయాన్-3తో దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా ఇస్రో నిలిచింది. భారత్ స్పేస్ స్టేషన్ సైతం గర్వకారణంగా నిలువనున్నది. అదే సమయంలో అంతరిక్ష పరిశోధనల్లో భారత దేశ స్థానాన్ని సుస్థిరం చేయనున్నది.

## ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామ రక్ష

**మొదటిపేజీ తరువాయి...**

బుధవారం కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావని, నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయని అన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరిందని, మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని చంద్రబాబు అన్నారు. గూగుల్



ఎంవోయూతో విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా నాగబాబు..!

**మొదటిపేజీ తరువాయి...**



అయితే, తాజాగా అందుతున్న సమాచారం మేరకు నాగబాబుకు సినిమాటోగ్రఫీ శాఖను కూటమి ప్రభుత్వం అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం జనసేన పార్టీ నేత కందుల దుర్గేశ్ ఈ శాఖను నిర్వర్తిస్తున్నారు. దీంతోపాటు టూరిజం శాఖ కూడా దుర్గేశ్ వద్దే ఉంది. అయితే, దుర్గేశ్ నుంచి సినిమాటోగ్రఫీ శాఖను నాగబాబుకు అప్పగించాలని కూటమి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. దుర్గేశ్ సొంత పార్టీ నేతే కావడంతో ఆయన నుంచి ఈ శాఖను నాగబాబుకు బదిలీ చేయడం సులభతరం అవుతుందనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇక చిత్రపరిశ్రమకు చెందిన నాగబాబుకు ఈశాఖ కేటాయించడం వల్ల ఇటు ఇండస్ట్రీ, అటు ప్రభుత్వం మధ్య వారధిగా ఉంటారని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో గనుల శాఖ ఇస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ అంశంపై మరో రెండు లేదా మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## కాజీపేట స్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం

**మొదటిపేజీ తరువాయి...**

గతంలో తెలంగాణ, ఆంధ్రకు కలిపి కేవలం 866 కోట్లు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. కేవలం నిధుల కోసమే విభజన సృష్టించడం సరికాదు అని మంత్రి తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను డివిజన్‌గా డెవలప్ చేస్తున్నారా అని వరంగల్ ఎంపీ కడియం కావ్య ప్రశ్న వేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే రీడెవలప్మెంట్ ప్రాజెక్టును మోదీ సర్కారు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. దేశవ్యాప్తంగా 1300 స్టేషన్లను అభివృద్ధి



చేస్తున్నామని, చెన్నైలోని ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ స్కీమ్ కింద డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు.

## ఏపీ నూతన పర్యాటక పాలసీ 2024-29 రిలీజ్

**అమరావతి, డిసెంబర్11:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పర్యాటక పాలసీ 2024 - 29 జీవో (ఎం.ఎస్. నంబర్ 17) ను బుధవారం ప్రభుత్వం విడుదల చేసింది. 2025, మార్చి 31తో పాత టూరిజం పాలసీ ముగియనుడటంతో నూతన పర్యాటక పాలసీని సర్కార్ రూపొందించింది. స్వర్ణాంధ్ర టూరిజం పాలసీ -2029లో పలు ముఖ్యాంశాలను పొందుపర్చారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పనతో రాష్ట్ర పర్యాటకానికి ఊతం లభించనుంది. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధికి ప్రోత్సాహం, ఉద్యోగాల కల్పన, సాంస్కృతిక మార్పిడి సులభతరం చేసేలా పాలసీ రూపకల్పన చేశారు. రాష్ట్ర గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ (జీవీఏ)లో పర్యాటక రంగం వాటా 4.6 శాతం నుంచి 8 శాతానికి పెంచడంతో.. 20 శాతం పైబడి జీవీఏను కంట్రిబ్యూట్ చేయాలన్నది సర్కార్ యోచన. పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలను 12 శాతం నుంచి 15 శాతానికి పెంపొందించాలని నిర్ణయించారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడం, విదేశీ పర్యాటకుల రాకలో టాప్ 10 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని చేర్చేలా పర్యాటక పాలసీని రూపొందించారు. పర్యాటకుడు పెట్టే ఖర్చును (సగటు వ్యయం) రూ.1700 నుంచి రూ.25000 కు పెంచారు. ఏదైనా పర్యాటక ప్రాంతంలో పర్యాటకులు 1 నుంచి 5 రోజులు ఉండేలా మౌలిక వసతులను కల్పించేలా ఏర్పాట్లు చేయనున్నారు. రాష్ట్రంలో పర్యాటకులకు వసతి సామర్థ్యం పెంచే ప్రక్రియలో భాగంగా హోటళ్లలో గదుల సంఖ్యను 3,500 నుంచి 10,000కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ విధానంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, స్థానిక పర్యాటకాన్ని, జనసమూహాలను బలోపేతం చేసేందుకు కృషి చేయనున్నారు. దీర్ఘకాలిక




పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. సుస్థిరమైన పర్యాటకాభివృద్ధికి బాటలు వేస్తూ.. పర్యాటక రంగంలో ఉండే వారికి శిక్షణ ఇచ్చి.. వారిలో నైపుణ్యాలు పెంపొందేలా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోనున్నారు. పర్యాటక ప్రాంతాల్లో అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన.. ప్రపంచ స్థాయి అనుభవాలను పర్యాటకులకు అందించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్ది అగ్రస్థానంలో నిలబెట్టాలే చర్యలు తీసుకోనున్నారు. స్థిరమైన పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. బాధ్యతాయుతమైన పర్యాటకానికి శ్రీకారం చుట్టారు. రివర్ క్రూయిజ్‌లు, ఆధ్యాత్మిక పర్యాటకం, ఎకో, వెల్‌నెస్, హెరిటేజ్, అడ్వెంచర్, బీచ్ టూరిజంలను అభివృద్ధి చేయనున్నారు. విశాఖపట్టణం, తిరుపతి, అరకు వ్యాలీ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, గండికోట ప్రాంతాల్లో యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్‌లు.. అం దులో 2 బుద్దిస్ట్ సర్క్యూట్‌లు, 10 టెంపుల్ సర్క్యూట్‌లు, 5 బీచ్ సర్క్యూట్‌లు, 4 రివర్ క్రూయిజ్ సర్క్యూట్‌లు, 3 ఎకో టూరిజం సర్క్యూట్‌లు, 2 సీ క్రూయిజ్ సర్క్యూట్‌లు, సీప్లేన్ సర్క్యూట్‌లు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో 40 బౌద్ధ స్మారక చిహ్నాలు, చారిత్రక మహాయాన బౌద్ధ మతం యొక్క జన్మస్థలంగా ప్రాముఖ్యత, గొప్ప బౌద్ధ వారసత్వంను, చారిత్రక, పురావస్తు అభివృద్ధి చేసేందుకు చర్యలు.. అందులో భాగంగా విశాఖపట్టణం, శాలిహుండం, తొట్ల కొండ, బొజ్జన కొండ, అమరావతి స్థూపం, ఉండవల్లి గుహలు, నాగార్జున కొండ ప్రధానమైనవి. ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌లో భాగంగా స్థానికంగా ఉన్న జ్యోతిర్లింగాలు, శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు తదితర ఆలయాలు కలిసేలా సర్క్యూట్‌లు.. సింహాచలం, శ్రీశైలం, అహోబిలం, అన్నవరం, తిరుపతి, కాణిపాకం, లేపాక్షి, విజయవాడ, ద్వారకాతిరుమల, శక్తి పీఠాల అభివృద్ధి చేయనున్నారు.

## ఘనంగా సమైఖ్య క్రిస్మస్

**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 11:** జిల్లా కేంద్రంలోని మన్నా చర్చ్ బిషప్ డా. సాల్మన్ రాజు నివాసం లో సూర్యాపేట పాస్టర్స్ పెలోషిఫ్ సలహాదారులు బిషప్ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో సూర్యాపేట సమైఖ్య క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టున్నారు. అనంతరం బిషప్ సాల్మాన్ రాజు పట్టణ నియోజకవర్గ ప్రముఖ దైవజనులందరికి పూల బొకే, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రెవ. డా. యం. ప్రభుదాసు (బాప్టిస్ట్ చర్చ్) మాట్లాడుతూ సంస్థలు, సంఘ పెలోషిఫ్ ల బేధములు లేకుండా సమిష్టి తో జిల్లా వ్యాప్తంగా క్రీస్తూ ప్రేమను చాటలని, సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలన్నారు. ఈ కార్యక్రమం లో రెవ. డా శాంసంగ్ మామిడి, రెవ. డా జాన్ మార్కు, రెవ. బి. జవహర్ పాల్, బిషప్ దుర్గం ప్రభాకర్, బ్రదర్ యం. ప్రభుదాస్, రెవ. ఇంజమూరి గాబ్రియేల్, రెవ.



మిట్టగడుపుల హోజర్య, బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,రెవ. జి. బాలాజీ నాయక్,రెవ. జి. బాబురావు, రెవ. డా. ధరవత్ లాకు నాయక్, రెవ. డా పంది మార్కు, పాస్టర్ యం రూబెన్ తదితరులు పాల్గొన్నారు.



కర్బన ఉద్గారాలు అనేక రకగాల అనర్థాలకు హేతువు అవుతున్నాయి. భూతాపం పెరిగిపోవడానికి, వరదలు, తుపానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించడానికి ప్రధాన కారణం వాతావరణంలోకి వెలువడుతున్న ఈ కర్బన ఉద్గారాలే. అడవుల నరికివేత, గనుల తవ్వకం, బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలు, ఉక్కు, సిమెంట్ కర్మాగారాలు, వంటచెరకు వినియోగం..ఇవన్నీ కర్బన ఉద్గారాలు పెరగడానికి కారణమవుతున్నాయి. ఫలితంగా, వాతావరణ సమతుల్యత రోజు రోజుకు మరింతగా దెబ్బతింటోంది. ఈ కర్బన ఉద్గారాల వల్ల భూమి పొడిబారుతోందంటూ వెలువడిన ఓ తాజా అధ్యయనం.. మానవాళికి పొంచి ఉన్న పెనుముప్పును కళ్లకు కడుతోంది. సౌదీ అరేబియాలోని రియాద్‌లో రెండు రోజుల క్రితం ఎడారీకరణ నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై జరిగిన ఐక్య రాజ్యసమితి సదస్సు (యుఎన్ సిసిడి) ఓ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం..గత 30 ఏళ్లలో 77 శాతం భూమి పొడి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొందని, భూగోళంపై పొడి నేలల సంఖ్య 43 లక్షల చదరపు కిలోమీటర్లు పెరిగింది. ఇది మొత్తం భూభాగంలో 40 శాతం పైమాటే. కర్బన ఉద్గారాల విడుదలను అరికట్టకపోతే పెద్దయెత్తున భూములు పొడిబారిపోతాయంటూ నివేదిక హెచ్చరించింది. ఆసియా, మధ్య ఆసియా, పశ్చిమ అమెరికా, బ్రెజిల్, యూరప్‌లోని ప్రాంతాలకు ఎడారీకరణ ముప్పు పొంచి ఉందంటూ చేసిన హెచ్చరిక కలవరం కలిగించేదే. కర్బన ఉద్గారాల కారణంగా పొడిబారి, ఎడారీకరణకు గురవుతున్న నేలల్లో నివసించే వారి సంఖ్య ఇప్పటికే 230 కోట్లకు చేరుకుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే 2100 నాటికి బాధిత జనాభా సంఖ్య 500 కోట్లకు చేరుకునే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే దక్షిణ సూడాన్, టాంజానియా దేశాలు పొడిబారిన నేలల వల్ల తలెత్తే దుష్పరిణామాలకు లోనవుతున్నాయి. కరవుకు గురైన ప్రాంతాలలో వర్షం పడితే అక్కడి నేలలు మళ్లీ సారవంతం కావచ్చు. కానీ పొడి వాతావరణం భూములను కబళిస్తే అవి సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని సదరు సదస్సు హెచ్చరించిన నేపథ్యంలో కర్బన ఉద్గారాల విడుదలకు ప్రపంచ దేశాలు తక్షణమే నడుం బిగించవలసి ఉంది. కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా భూతాపాన్ని 1.5 డిగ్రీల సెల్సియస్ కే పరిమితం చేయాలని ప్రపంచ దేశాలు చాలా ఏళ్ల క్రితమే పారిస్ ఒప్పందం ద్వారా ప్రతినబూనాయి. కానీ ఈ లక్ష్యసాధన దిశగా చేస్తున్న కృషి మాత్రం అంతంతమాత్రంగానే ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఈ శతాబ్దాంతానికి భూతాపం 3.1 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగే ప్రమాదం గోచరిస్తోంది. కర్బన కాలుష్యం పెచ్చుమీరడానికి ధనిక దేశాలే కారణం. వీటిలో చైనా, అమెరికా, ఇండియా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇండియా విషయానికొస్తే, శిలాజ ఇంధనాల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్న కారణంగా 48 శాతం మేరకు కర్బన ఉద్గారాలు వాతావరణంలోకి విడుదలవుతున్నాయి. దీనికి పరిష్కారం సౌర, పవన విద్యుత్ వైపు మొగ్గు చూపడమే. మన దేశం ఈ దిశగా ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తోంది. మరో ఆరేళ్లలో కర్బన ఉద్గారాలను 45 మేరకు తగ్గించుకోవడం, శిలాజేతర ఇంధన వనరుల నుంచి 50 శాతం విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని అందిపుచ్చు కోవడం లక్ష్యంగా నిర్దేశిరచుకుంది. వాతావరణ కాలుష్యం పెచ్చుమీరుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు శాస్త్రవేత్తల సహకారంతో ముందడుగు వేయవలసిన అవసరం ఉంది. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని అరికట్టేందుకు జీవ ఇంధనాలవైపు దృష్టి సారించడం మన ముందున్న ఓ పరిష్కార మార్గం. ఇంధన వినియోగంలో హైడ్రోజన్ వాటా పెంచడం మరో పరిష్కారం. అలాగే గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, భూగర్భంలో నిక్షిప్తం చేసేందుకు శాస్త్రవేత్తలు పేర్కొంటున్న 'కార్బన్ కాప్చర్, స్టోరేజీ' పరిజ్ఞానాన్ని కూడా ప్రభుత్వాలు పరిశీలించాలి. ఎడారీకరణతో తలెత్తే అనర్థాలను ఐక్యరాజ్య సమితి సదస్సు స్పష్టంగా చెప్పిన నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఇకనైనా కళ్లు తెరవాలి.

బొక్కేస్తున్నాయో ప్రజలకు తేటతెల్లం చేస్తున్నాయి. కాకినాడ సీ పోర్టు, కాకినాడ సెజ్ మాదిరిగానే రాష్ట్రంలోని గంగవరం, కృష్ణపట్నం పోర్టులను అదానీ తన వశం చేసుకున్నారు. అదానీ అక్రమాలపై విచారణ జరుపుతామని రాష్ట్ర ప్రభుత్వం మాట వరుసకు కూడా అనడం లేదు. అదానీ సోలార్ విద్యుత్ ముడుపులపై కూడా నోరు విప్పటం లేదు. ఎందుకని? ఃకాకినాడ సీ పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ (కె.ఎస్.పి.ఎల్)ను, కాకినాడ సెజ్‌లో ఉన్న వాటాలను వైసిపి ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి అండతో వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి, వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో సంస్థ యజమాని శరత్ చంద్రారెడ్డి భయపెట్టి బలవంతంగా బదలాయింపు చేసుకున్నారని వాటి యజమాని కర్నాటి వెంకటేశ్వర రావు సిబిఐకి ఫిర్యాదు చేశారు. కాకినాడ సీ పోర్టులోని రూ.2500 కోట్ల విలువగల వాటాలకు రూ.494 కోట్లు, కాకినాడ సెజ్‌లో వున్న రూ.1109 కోట్లు విలువ చేసే వాటాలకు కేవలం రూ.12 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. భయపెట్టి సంతకాలు చేయించుకొని ఆస్తులను బదలాయించుకున్నారని తెలిపారు. ఇప్పుడు ఈ అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించి విచారణ చేపట్టింది. అయితే ఇక్కడ కొన్ని విషయాలను పరిశీలిస్తేనే.. ఈ దోపిడీకి మూలం, బలవంతపు బదలాయింపులు, ఏ పార్టీ ఏమేం చేసింది, ప్రజల సంపదను యథేచ్ఛగా అభివృద్ధి పేర ఎలా కొల్లగొడుతున్నారో అర్థమౌతుంది. కాకినాడ సీ పోర్టును 1997లో రాష్ట్ర ప్రభుత్వం రూ.350 కోట్లతో తన సొంత నిధులతో నిర్మించింది. ఆ తరువాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగానే



కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి 22 శాతం స్థూల రాబడిలో వాటాకి పరిమితమై ఒప్పందం చేసుకొని కారుచౌకగా 1999లో ఈ పోర్టును కర్నాటి వెంకటేశ్వరరావుకి ధారాదత్తం చేశారు. అప్పుడు ఆయన టిడిపికి చెందిన వ్యక్తిగా ప్రచారం జరిగింది. వాస్తవంగా అవినీతికి, ప్రజల ఆస్తుల లూటీకి ఇక్కడే బీజం పడింది. ఈ పోర్టును ప్రైవేటీకరించటాన్ని నాటి యాంకరేజ్ పోర్టు కార్మికులు తీవ్ర ఉద్యమం చేపట్టారు. ప్రైవేటీకరణ చర్యల వల్ల ఉపాధి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో యాంకరేజ్ పోర్టు నిర్వహిస్తున్న కార్గో హ్యాండ్లింగ్ సరుకులను ప్రైవేట్‌పరం చేసిన కాకినాడ సీ పోర్టులో ఎగుమతి చేయరని ఒప్పందం చేశారు. ఆ సరుకులు మినహా కొత్త కార్గోకి మాత్రమే పరిమితం అవుతుందని హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ హామీని అధికారంలో ఉన్న పార్టీల అండతో ఉల్లంఘించి చివరికి కేవలం బియ్యం ఎగుమతికే యాంకరేజ్ పోర్టును పరిమితం చేసి వేలాది మంది ఉపాధిని దెబ్బతీశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత కాకినాడ సీ పోర్టును కర్నాటి వెంకటేశ్వరావు నుండి బలవంతంగా వైసిపి రాజకీయ, పెట్టుబడిదారీ ముఠా గుంజుకుంది. ఇక్కడ మరో విషయాన్ని కూడా అర్థం చేసుకోవాలి. అభివృద్ధి, పారిశ్రామికీకరణ, ఉపాధి పేర కాకినాడ సెజ్‌ను, దీనికి అనుబంధంగా మరో ఎస్ఇజెడ్ పోర్టు నిర్మాణాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. ఇందుకు 10,500 ఎకరాల భూములను రైతుల నుండి బలవంతపు సేకరణకు తెరలేపారు. ప్రజలు ఈ భూ దోపిడిని తీవ్రంగా ప్రతిఘటించారు. 2014 ఎన్నికల్లో సెజ్‌కి భూములు తీసుకోబోమని చంద్రబాబు నాయుడు ప్రజలకు వాగ్దానం చేసినా తీరా గెలిచాక వారి ప్రభుత్వం బలవంతపు భూసేకరణను పాల్పడింది. 2019 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జగన్ మోహన్ రెడ్డి కూడా చంద్రబాబు మాదిరిగా మాట ఇచ్చి రైతులను మోసం చేశారు. చివరకు జరిగిందేమిటి? కాకినాడ సెజ్ భూమి మొత్తం 10,500 ఎకరాలు కర్నాటి వెంకటేశ్వరావు, జిఎంఆర్‌కి కట్టబెట్టారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు రైతుల భూములను అప్పనంగా పంచేసుకున్నారు. ఆ తరువాత వైసిపి అధికారంలోకి వచ్చాక జిఎంఆర్

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్లు

మొదటిపేజీ తరువాయి...



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31వతేదీ లోగా పూర్తిచేయాలని, పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలి, ప్రతి ఐదు వందల మందికి ఒక ఉద్యోగి ( సర్వేయర్) ను నియమించుకోవాలని, సర్వే లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలి, ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ఆ ముందు రోజు రాత్రి గ్రామంలో చాటింపు చేయాలి. అంతేగాక స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్‌లు ప్రణాళికలు రూపొందించుకోవాలి, ఏ ఒక్క దరఖాస్తును విడిచిపెట్టకుండా చిన్న చిన్న పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలి, సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్ లు సమీక్షించాలి, ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియ ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నామని కలెక్టర్ లకు మంత్రి సూచించారు. గత ప్రభుత్వం పది సంవత్సరలుగా వసతి గృహాలలో చదువుకొనే విద్యార్థుల మెస్ ఛార్జిలను ఒక్కసారి కూడాపెంచలేదు. మా ప్రభుత్వం ఏడాది లోపే 40 శాతం మెస్ ఛార్జీలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల 7.65 లక్షల మంది విద్యార్ధులకు ప్రయోజనం కలిగింది. కలెక్టర్లు తరచూ హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు అందించే సరుకుల క్వాలిటీ, క్వాంటిటీపై ప్రధానంగా దృష్టి సారించాలి. ఈనెల 14వ తేదీన మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,పార్లమెంటు సభ్యులు స్థానికంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను సందర్శించి అక్కడే విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తాం. ఈకార్యక్రమంలో విద్యార్ధుల తల్లిదండ్రులు కూడా పాల్గొనాలని మంత్రి తెలిపారు. సామాజిక సర్వే రాష్ట్రంలో 1కోటీ 16 లక్షల కుటుంబాలకు గాను 1కోటీ 12 లక్షల కుటుంబాల సామాజిక సర్వే (99.09 శాతం) పూర్తిచేయడం జరిగింది. ఇందుకు కృషి చేసిన అధికారులకు ముఖ్యమంత్రి గారి తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈనెల 13వ తేదీ సామాజిక సర్వేకు తుదిగడువు. ఆ తర్వాత ప్రజా పాలన సేవా కేంద్రాలలో కూడా కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసుకోవచ్చు.ఈనెల 15, 16 తేదీలలో జరిగే గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

# సింగరేణి కాపర్ వైర్ దొంగలను పట్టుకున్న పోలీసులు



**పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 11:** అక్రమంగా సింగరేణి కాపర్ వైర్ దొంగిలించి రవాణా చేస్తున్న నిందితులను పట్టుకొన్న పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ పోలీసులు.. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడికే 2 ఇంక్లైన్ మైన్ పరిధిలో ఉన్న సింగరేణి కి సంబంధించిన కాపర్ వైర్ ని దొంగిలించి అక్రమంగా హైదరాబాద్కు రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది గోదావరిఖని అడ్డగుంటపల్లి వద్ద అనుమాన స్పదంగా వస్తున్న ఒక మహేంద్ర ట్రాలీ ని ఆపి తనిఖీ నిర్వహించగా అందులో 65 కిలోల కాపర్ వైర్ ను గుర్తించడం జరిగింది. డ్రైవర్ను అందులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు దొంతుల శ్రీనివాస్, ముత్యాల ఐలయ్య డ్రైవర్ అని తెలిపి రెండు రోజుల క్రితం 2 ఇంక్లైన్ గోదావరిఖని మైన్ నుండి దొంగలు తనం చేసి దొంతుల శ్రీనివాస్ స్క్రాప్ దుకాణంలో ఉంచి ఈరోజు ఉదయం సమయంలో అక్రమంగా హైదరాబాద్కు తరలిస్తున్నామని తెలుపడం జరిగింది. వెంటనే నిందితులిద్దరిని మరియు ట్రాలీ ని, అందులో ఉన్న కాపర్ వైర్ సాధించేసుకొని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ వారికి అప్పగించారు.

# షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ దరఖాస్తుల స్వీకరణ



**నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 11:** షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై స్వీకరించిన దరఖాస్తులన్నింటిని క్రోడీకరించి దానిపై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర ఎస్ సి ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ తెలిపారు. బుధవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై అధ్యయనం నిమిత్తం ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్ సి కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు వ్యక్తులు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై దరఖాస్తులను సమర్పించారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు, అభిప్రాయాలు అన్నింటిని శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దరఖాస్తు సమర్పించే వారందరూ ఎలాంటి ఆటంకం లేకుండా స్వేచ్ఛగా సమర్పించాలని కోరారు. వీటన్నింటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తామని అన్నారు. ఇదివరకు రంగారెడ్డి, తదితర జిల్లాలలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగిందని, జిల్లాల సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేకపోయిన వారు హైదరాబాద్ లో నేరుగా కమిషన్ కు వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చని అన్నారు. కాగా షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై నిర్వహించిన బహిరంగ విచారణలో 245 మంది వ్యక్తిగతంగా,కుల సంఘాల పరంగా దరఖాస్తులు సమర్పించారు. అనంతరం చైర్మన్ నల్గొండ మండలం చర్లపల్లి బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను సందర్శించి అక్కడ విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని, ప్రస్తుతం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ సంస్థలు, అన్ని విద్యా సంస్థల్లో ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నదని, తాము చదువుకునే రోజుల్లో ఇలాంటి వసతులు లేవని, అందువల్ల బాగా చదువుకొని ఉన్నత స్థానంలోకి రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్తినిల చదువు, సౌకర్యాలు, భోజనం, తదితరు అంశాలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. చర్లపల్లి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో అన్ని వసతులు బాగున్నాయని, విద్యార్థినిలు సైతం బాగా చురుకుగా ఉన్నారని అన్నారు. కాగా ఎస్ సి వర్గీకరణ పై బహిరంగ విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చిన ఎస్ సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ కు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్ సి కార్పొరేషన్ ఈడీ, జిఎం కోటేశ్వరరావు, డిఆర్ఓ అమరెందర్, ఆర్డీవో అశోక్ రెడ్డి లు స్వాగతం పలికారు .వీరి వెంట రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, డిఎస్పి శివరాం రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యాలయం సుపరింటిండెంట్ సజ్జన్ కుమార్ తదితరులు ఉన్నారు



**సిద్దిపేట, యదార్ధవాది ప్రతినిధి, డిసెంబర్ 11:** మోహన్ బాబు ఇంటి వద్ద మీడియా పాత్రికేయులపై మోహన్ బాబు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిద్దిపేట జిల్లా టీయుడబ్ల్యూజే - ఇజేయూ అధ్యక్షులు రంగాచారి తెలిపారు. మంగళవారం జరిగిన దాడిని మీడియా మీదనే జరిగిన దాడిగానే భావించడం జరుగుతుంది అని అన్నారు. జర్నలిస్టుల పై మోహన్ బాబు చేసిన దాడిని నిరసిస్తూ సిద్దిపేటలో ప్రెస్ క్లబ్ నుంచి పాత బస్టాండ్ వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఓ ఛానెల్ కు చెందిన మీడియా ప్రతినిధి పై మోహన్ బాబు దాడి హత్యాయత్నం చేయడానికే ప్రయత్నించినట్లు వారు పేర్కొన్నారు. మోహన్ బాబు సినిమాలోనే విలన్ కాదు నిజ జీవితంలో కూడా విలన్ అని మండి పడ్డారు. ఇది అప్రజాస్వానిక చర్య, పత్రిక స్వేచ్ఛని అరించడమేనని రంగాచారి అన్నారు. మొహన్ బాబు ఆ రౌడీయిజం ప్రదర్శించారన్నారు. వాళ్ళ కుటుంబంలో జరుగుతున్న వ్యవహారాన్ని వాళ్లే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకుని ఒకరి మీద ఒకరు ఫిర్యాదు చేసుకొని వాళ్ళే బయట పెట్టుకున్నారని తెలిపారు. ఆ సందర్భంలో మీడియా తప్పకుండా అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి వెళ్లడం సహజమని, నిజంగా ఆయనకు ఇక్కడికి రావడం ఇష్టం లేకపోతే మా పరిష్కారం చేసుకుంటాం మీరు కొంచెం మాకు సహకరించండి అని అడగొచ్చన్నారు. కానీ ఆయనే స్వయంగా వెళ్లి అక్కడ ఉన్నటువంటి బౌన్సర్ల ద్వారా మోహన్ బాబు పాత్రికేయుల మీద దాడి చేయడం, వీడియో గ్రాఫర్ మీద దాడి చేయడం కెమెరాలను ధ్వంసం చేయడం ఇది పూర్తిగా పత్రిక, మీడియా మీద జరిగినటువంటి దాడిగానే భావిస్తున్నామన్నారు. ఆయన మీద హత్యాయత్నం కింద కేసు నమోదు చేసిఅరెస్ట్ చేయాలన్నారు. ప్రభుత్వంలో ఉండే పెద్దలు కావచ్చు, పోలీసులు కావచ్చు ఇట్లా జరిగినప్పుడు తాత్కాలికంగా నాలుగైదు రోజులు హడావిడి చేయడం తర్వాత వదిలేయడం జరుగుతుందని, ప్రజాస్వామ్యాన్ని పత్రిక స్వేచ్ఛను కాపాడాలని, చట్టాన్ని పరిరక్షించాలన్నారు. మోహన్ బాబును ఖచ్చితంగా జైల్లో పెట్టాలని, ప్రభుత్వం

**ఆర్మూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 11:** నిజామాబాద్ జిల్లా డొంకేశ్వరం మండల పరిధిలోని నికల్పూరు గ్రామ శివారులో పోచంపాడు బ్యాక్ వాటర్ లో ముంపుకు గురైన 12 కులాలు 40 కుటుంబాలకు చెందిన 399/1 సర్వే నంబర్ పురాతన భూమిని ఆ ఊరికి సంబంధం లేని వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ధరణిని అడ్డం పెట్టుకొని కబ్జా చేయడమే కాకుండా కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకుని వచ్చి తమ భూమిని కబ్జా చేశాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారులు ట్రాక్టర్ సహాయంతో భూమిని చదును చేయడానికి ప్రయత్నం చేయగా భూమికి సంబంధించిన 40 కుటుంబాలకు చెందిన వ్యక్తులు అడ్డుకోవడం జరిగింది. వివరాలలోకి వెళితే పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా తమ గ్రామం ముంపునకు గురవుతుందని అధికారులు తమ ఊరిని వదిలిపెట్టి వేరేచోటకు వెళ్లాలని సూచించడంతో తమ భూమిని అక్కడే వదిలేసి వేరే ప్రాంతానికి వలస వెళ్లడం జరిగిందని, మేము వదిలి వచ్చిన భూమికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం కూడా రావడం జరిగిందని, ఈ భూమిపై కన్నేసిన వెంకటేశ్వర్ అనే వ్యక్తి గత ప్రభుత్వంలో ధరణి సహాయంతో పట్టా చేయించుకుని కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొని వచ్చి భూమిని చదును చేస్తున్నాడని ఆ భూమికి సంబంధించిన వ్యక్తులు ఏంటని ప్రశ్నిస్తే తమకు కోర్టు నుండి పర్మిషన్ ఉందని చెప్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ భూమిలోనే గ్రామానికి సంబంధించిన పశువులు పడుకోవడానికి వదిలేసామని అలాంటి భూమిని కబ్జా చేస్తే తమ పశువులు ఎక్కడ ఉండాలో అధికారులే తెలపాలని కోరారు. అక్రమంగా ధరణినీ అడ్డం పెట్టుకొని తమ భూములను పట్టా చేసుకున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని భూ బాధితులు కోరుకున్నారు.

# ఆవుల రాజన్న రాజకీయం అంతా ఇంత కాదయా...!!!

**-కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గంలో అంతరించిపోతున్న తరుణంలో**

**-తనకు సాటి ఎవరు లేరని కాంగ్రెస్ పార్టీ కి ప్రాణం పోసిన మహనీయుడు**

**-కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి లకరుణామయులుగా భావించి**

**-కాంగ్రెస్ పార్టీని కాపాడుకున్న ఆదర్శ దైవమూర్తుడు..ఆవుల రాజిరెడ్డి**



**నర్సాపూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్11:**మెదక్ జిల్లా మాసాయిపేట మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవేత అందరి మన్ననలు కోరే ప్రదాత ఆవుల రాజిరెడ్డితెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయినటువంటి సందర్భంలో పదవుల కోసం స్వార్థపర నాయకులు సంపాదించుకున్నటువంటి అక్రమ ఆస్తులను కాపాడుకోవడం కోసం పార్టీల ఫిరాయింపులు చేసినటువంటి నాయకులు కాంగ్రెస్ పార్టీ అంటే కండలు కోసుకున్నటువంటి బడా నాయకులు కూడా తమ స్వార్థాల కోసం కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వీడి అధికారంలో ఉన్నటువంటి బీఆర్ఎస్ పార్టీలో చేరినటువంటి నాయకులు అధికారపార్టీలో చేరితే తాము సంపాదించుకున్నటువంటి అక్రమ ఆస్తులకు ఎవరు అడ్డుపడరని ఉద్దేశంతోనే సొంత పార్టీని విడనాడి స్వార్థపర రాజకీయం కోసం పార్టీ ఫిరాయింపులు చేసిన కాంగ్రెస్ పార్టీ బడా నాయకులు తాను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నప్పటి నుండి తన కర్తవ్యం ప్రజాసేవ కోసం తాను పాటుబడి ఉంటానని ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన కూడా నర్సాపూర్ నియోజకవర్గంలో నేనున్నాను అంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలుషితం లేనటువంటి అసలు సిసలైన కార్యకర్తలు ఉన్నారని తమ స్వార్ధ పర రాజకీయం కోసం పార్టీ ఫిరాయింపులు చేసినటువంటి వారిని పట్టించుకోకుండా పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త వెంట ఉంటూ పది సంవత్సరాలు తెలంగాణ ప్రభుత్వం కార్యకర్తలను అదో గోషగా ఎన్నో ఇబ్బందులకు గురి చేసినటువంటి తెలంగాణ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఉద్దేశంతోనే నర్సాపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అంటేనే కనుమరుగవుతున్న సందర్భంలో ఆపద్బాంధవుడు ఆదర్శ మహనీయుడు ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను భుజాలపై వేసుకొని అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను వెంట పెట్టుకొని నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రతి మండలంలోని గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అంటే ఏమిటో సత్తా చూపాలని ఉద్దేశంతోనే నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పగ్గాలను తాను తీసుకున్నాఉ మ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన చేసినప్పుడు గతంలో ఎంత అభివృద్ధి చేసింది తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత 10 సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం ఏమి చేసింది అని నర్సాపూర్ నియోజకవర్గంలోని పల్లె పల్లె నా గల్లి గల్లి లో కార్యకర్తల సహకారంతో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అంటే ఏమిటో తెలియజెప్పినటువంటి ఘనులు ఆవుల రాజ్ రెడ్డి ఏ నని చెప్పుకోవచ్చు నేటికి కూడా కాంగ్రెస్ పార్టీలో మచ్చలేని మహనీయుడు ఆపదలోని నేను ఉన్నాను అందరి వాడిని అందరితో కలిసిమెలిసి ఉంటానని అధికారం ముఖ్యం కాదు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీలో నేను ఉన్నాను అనేనినాదంతోనే అందరి కార్యకర్తల నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల సహకార సలహాలతో అందరి బహమాకారాలతో మునుముందు కూడా ఇలాగేనే ఉంటూ అందరినీ ఆదరిస్తూ ప్రజాసేవ కోసమే నేను నా కుటుంబం సదా మీ సేవలోని ఉంటామని ఆయన కొన్ని సందర్భాలలో తెలియజేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత మూడోసారి జరిగినటువంటి ఎన్నికలలో తాను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫునుండి ఎమ్మెల్యేగా పోటీలో నిలబడి అతికొద్ది ఓట్ల ఆధిపత్యంతో ఓటమి పాలను చవిచూసిన ఓటమికి మెట్టు తదుపరి గెలుపుకు సగటుగా భావించి రానున్న రోజుల్లో రారాజులుగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతనం కృషి చేయడం కోసం తాను ముందు వరసలోనే ఉంటానని తనకు పదవులు ముఖ్యం కాదు ప్రజల శ్రేయస్సు బాగుకోసం తాను ప్రజల్లోనే నిత్యం తిరుగుతూ ప్రజా సేవ కోసం తన జీవితాన్ని అంకితం చేయడానికి కూడా వెనుకాడనని మాసాయిపేట గ్రామానికి గతంలో తన తండ్రి సర్పంచ్ గా పరిపాలన చేసినప్పుడు మాసాయిపేట గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో చేపట్టారని తాను కూడా తండ్రి అడుగుజాడల్లో నడిచి ఎవరికి ఎటువంటి ఆపదలు ఉన్న తాను వారి యొక్క ఆపద ఇబ్బందులను తీర్చడానికి తన వంతు సహాయం చేస్తానని రక్షతో రక్షత అనే నినాదా అక్షరాలను నిజం చేయగలరని సంకల్పంతో అభివృద్ధి దశలోనే ప్రయాణిస్తాన్ని ఎవరు ఎటువంటి ఆరోపణలు తనపై చేసిన కూడా ఎదుర్కొనే శక్తి ధైర్యం మనస్తత్వం తనలో ఉందని తాను రాజకీయపరంగా ప్రజాసేవ కోసం వెనుకాడే సందర్భాలను చవిచూడనని మహా మనిషికి ఉండేది ధైర్యం తెలివితేటలు అవి తనకు ఉన్నాయని తాను ఎల్లవేళలా ప్రజా శ్రేయస్సు కోసమే తన పోరాటమని పలు సందర్భంగా తెలియజేశారు తనకు పదవులు ముఖ్యం కాదని ప్రజా శ్రేయస్సు తన ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఎదిగి నేడు ఇలాంటి స్థానంలో ఉన్నాను అంటే అది మా యొక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోధైర్యం అని చెప్పుకోవచ్చు నర్సాపూర్ నియోజకవర్గ ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ తరపు నుండి నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి దశలో తనకృషి చేస్తానని పలు సందర్భాలలో తెలియజేశారు.

## విద్యార్థులకు నాణ్యమన అందించాలి

**సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్**

**పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



**మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 11:** విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనం, వంటగది, స్టోర్ రూమ్, డార్మెటరీ రూములు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముకాముఖి అయ్యారు. విద్యార్థులు చదువులో బాగా రాణించాలని మంచి మార్కులు సాధించి ఉన్నతస్థాయికి వెళ్ళాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పరిశుభ్రత పాటించాలనీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని వార్డెన్ ను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇన్చార్జి ప్రిన్సిపల్ పద్మావతి సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి



**మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 11:** కవరేజ్ కు వెళ్లిన ఈటీవీ, టీవీ5, టీవీ9, టీవీ ఛానళ్ల ప్రతినిధులపై దాడికి పాల్పడిన మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ సినీ నటుడు మంచు మోహన్ బాబుపై హత్యా యత్నం కేసు నమోదు చేసి..తక్షణమే అరెస్ట్ చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జిల్లా అధ్యక్షులు ఎ.శంకర్ దయాళ్ చారి అన్నారు.. బుధవారం మెదక్ కలెక్టరేట్ ముందు నిరసన తెలిపి అదనపు కలెక్టర్ నగేష్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సినియర్ నటుడు మోహన్ బాబు సినిమాలలో చేసిన విలన్ పాత్ర నిజా జితంలో కూడా పాత్రికేయుల మిద మంగళవారం దాడి చేయడం చూశామని, గతంలో సినిమా నటి సాక్షి శివానంద్, సీనియర్ నటి జయంతిలపై మోహన్ బాబు చేసిన దాడులు, పెట్టిన హింసలు ఇప్పటికి అనేక మందికి గుర్తు వున్నాయన్నారు.. ఒక సినిమా నటుడుగా, నిర్మాతగా, డైరెక్టర్ గా, రాజకీయ వేత్తగా, విద్యా సంస్థల నిర్వాహకుడిగా, రియల్ ఎస్టేట్ ఓనర్ గా, నిజజీవితంలో ఎన్ని పాత్రలు వేసినా తన క్రిమినల్ బుద్ధిని ఏనాడు వదిలి పెట్ట లేదని అన్నారు.

# మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 11:** వార్తల కవరేజ్ కి వెళ్ళిన మీడియా ప్రతినిధులపై అకారణంగా దాడి చేసి గాయపరిచి అసభ్య పదజాలంతో దూషించిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ అనుబంధం) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగ బంటు కృష్ణ మాట్లాడుతు వృత్తి బాధ్యతగా కవరేజ్ కి వెళ్లిన మీడియా ప్రతినిధులను దూషించి దాడి చేయడం హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. ఒక సీనియర్ నటుడుగా పద్మశ్రీ అవార్డు పొందిన నటుడు మోహన్ బాబు ప్రతి విషయంలో ఓర్పు వహించాలని ఆయన అన్నారు. కుటుంబంలోనే పరస్పర వివాదాలను పరిష్కరించుకోలేక బయటకు వచ్చారని, అలాంటప్పుడు ఒక సెలబ్రిటీ విషయంలో ఏమి జరుగుతుందని ఆదుర్దా సమాజానికి తెలియజెప్పే బాధ్యత మీడియాపై ఉంటుందన్నారు. సమన్వయ లోపంతో కుటుంబ విషయాలను బహిర్గతం చేసుకున్న మోహన్ బాబు మరింత దుందుడుకుగా వ్యవహరించి కవరేజ్ కి వచ్చిన టీవీ9 ప్రతినిధి రంజిత్ తో పాటు ఎన్టీవీ, ఈటీవీ ప్రతినిధులపై దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి తలవొంపులు తెచ్చే విషయాల పట్ల మోహన్ బాబు ఓర్పుతో వ్యవహరించాల్సి ఉండేదని తెలిపారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియా స్వేచ్ఛను హరిస్తూ మీడియా ప్రజలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వృత్తి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల పట్ల దాడులు జరిగితే సంబంధిత వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించేలా చట్టంలో మార్పులు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



పిల్లల్ని కోరుకుంటున్నట్లు ఆ పోస్ట్‌లో ఉంది. వృషభ, కన్య, మకర రాశి వారు 2025లో వీటిని పొందే అవకాశం ఎక్కువగా ఉంది అంటూ సామ్ ఓ పోస్ట్ తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో 2025 ఏడాదిలో ఈ మూడు రాశుల వారికి ఎలా ఉందో తెలియజెప్పే జాబితాను పంచుకుంది. ఈ మూడు రాశుల వారు వచ్చే ఏడాది బిజీబిజీగా గడుపుతారని సామ్ షేర్ చేసిన జాబితాలో ఉంది. అంతేకాదు ఈ రాశుల వారు వృత్తిపరంగా మెరుగుపడతారని, బాగా డబ్బులు సంపాదిస్తారని కూడా ఉంది. ఇంకా నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని పొందుతారట. పిల్లల్ని కూడా పొందుతారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న లక్ష్యాలను కూడా పూర్తి చేస్తారట. ఆదాయ మార్గాలు పెంచుకోవడం, మరిన్ని అవకాశాలు సొంతం చేసుకుని మానసికంగా, శారీరకంగా బలంగా ఉంటారని అందులో ఉంది. ఇందులో ఉన్నవన్నీ జరగాలని కోరుకుంటున్నట్లు సామ్ ఈ సందర్భంగా తెలిపారు.



# నా తల్లి ఆస్పత్రిలో లేదు

## మాట్లాడటానికి నేను సిద్ధం : మంచు మనోజ్



టాలీవుడ్ యాక్టర్ మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే మోహన్‌బాబు, కుమారుడు మంచు మనోజ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా.. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు మనోజ్, మోహన్ బాబు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. తాజాగా ఈ కేసులో మంచు మనోజ్ రాచకొండ సీపీ ఎదుట విచారణకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తిరుపతిలో వినయ్ చేసే పనులు తనకు నచ్చడం లేదన్నాడు. నా తల్లి ఆస్పత్రిలో లేదు.. ఇంట్లోనే ఉన్నారు..నా తల్లి ఆస్పత్రిలో ఉన్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కూర్చుని మాట్లాడుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశాడు. మిగితా విషయాలు తర్వాత మాట్లాడుతానంటూ చెప్పాడు మనోజ్. కాగా పోలీసుల నోటీసులను సవాలు చేస్తూ మోహన్ బాబు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశాడు. తనకు భద్రత కల్పించాలని కోరాడు. కాసేపట్లో పిటిషన్‌పై విచారణ జరుగనుంది. మంచు కుటుంబంలో ఇంటి గొడవలు కాస్తా పోలీసు కేసులు, ఘర్షణలకు దారితీశాయి. మంగళవారం జల్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద కొనసాగిన హైడ్రామాలో రాత్రి అక్కడికి వెళ్లిన జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేయడం ఉద్రిక్తతకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ దాడిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జర్నలిస్టులు ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ఆందోళనకు దిగారు.

# నాన్న అంటే ఎంతో ఇష్టం




ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు.. అతడి కుమారుడు మంచు మనోజ్‌ల మధ్య గొడవ జరుగుతున్న విషయం తెలిసిందే. కుటుంబ వివాదం నేపథ్యంలో ప్రస్తుతం మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అయితే తాజాగా మీడియాతో మాట్లాడిని మంచు మనోజ్ నాన్న అంటే తనకు ప్రాణం అని. మా నాన్న నాకు ఎప్పటికి దేవుడే అంటూ ఎమోషనల్ అయ్యాడు. అంతేగాకుండా.. మా నాన్నను అన్న విష్ణు.. వినయ్ అనే వ్యక్తి కలిసి ట్రాప్ చేసి.. నా నుంచి అతడిని దూరం చేస్తున్నారని తెలిపాడు. అయితే మోహన్ బాబు ప్రస్తుతం ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. మంగళవారం జరిగిన దాడిలో అస్వస్థతకు గురవ్వడంతో మోహన్ బాబు ఆస్పత్రిలో చేరాడు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని.. గుండె కొట్టుకోవడంలో హెచ్చుతగ్గులు ఉన్నాయని వైద్యులు తెలిపారు. ఇదిలావుంటే మంచు మనోజ్‌కి తన నాన్నంటే ఎంత ప్రేమనో చెప్పడానికి అతడు క్రియేట్ చేసిన ఒక పాత వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా యానిమల్ సినిమాలోని నాన్న నువ్వు నా ప్రాణం అనే సాంగ్ మీద వీడియోను పెట్టాడు మనోజ్. లైఫ్‌లో నువ్వు నేర్పినా పాఠాలకు.. నా జీవితానికి ధన్యవాదాలు.. పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్నా అంటూ రాసుకోచ్చాడు. అయితే ఈ వీడియోను ఇప్పుడు వైరల్ చేస్తున్నారు నెటిజన్లు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.

# అభిమానులకు అజిత్ విజ్ఞప్తి





తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తన అభిమానులకు మరోసారి విజ్ఞప్తి చేశాడు. తనను (కడవులే అజిత్) దేవుడు అజిత్ అని పిలవవద్దని తెలిపాడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పెషల్ నోట్ విడుదల చేశాడు. ఇటీవల మూవీ ఈవెంట్‌లలో లేదా మీటింగ్స్‌లలో నన్ను (కా.. అజితే) కడవులే అజిత్ అని పిలుస్తున్నారు. ఈ పిలుపు నాకు ఇబ్బందిగా అనిపిస్తుంది. నేను ఇలాంటివి జీర్ణించకోలేకపోతున్నాను. దయచేసి ఇలా పిలవడం ఆపండి. నేను నా పేరుతో మాత్రమే పిలవడానికి ఇష్టపడతాను. అజిత్ అని పిలవండి చాలు.. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా కష్టపడి పని చేయండి. మీ ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి మరియు చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఉండండి. అంటూ అజిత్ రాసుకొచ్చాడు. అయితే అజిత్ ఇంతకుముందు కూడా ఇలాంటి ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. తనను తలా అని పిలవవద్దంటూ అభిమానులను కోరాడు. దీంతో అభిమానులకు మళ్లీ విజ్ఞప్తి చేయడంతో ఈ విషయం తమిళ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది. సినిమాల విషయానికి వస్తే.. అజిత్ ప్రస్తుతం 'విదా ముయార్చి' సినిమాతో పాటు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. 'విదా ముయార్చి' సినిమాకు మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయిక నటిస్తుంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాకు 'మార్క్ ఆంటోని' ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది.

# పెళ్లిలో అదిరిపోయే స్టెప్పులేసిన శోభిత



అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ జంట ఈ నెల 4న వివాహంతో ఒకటయ్యారు. అన్నపూర్ణ స్టూడియోలో కొద్దిమంది బంధువులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రస్తుతం శోభితకు సంబంధించిన వీడియో నెట్టింట్ వైరల్‌గా మారింది. పెళ్లి కూతురు గెటప్‌లో ఉన్న శోభిత పాటకు స్టెప్పులేసింది. అల్లు అర్జున్ 'సరైనోడు' చిత్రంలోని 'బ్లాక్ బస్టర్' సాంగ్‌కు స్టెప్పులేసింది. ఈ సందర్భంగా శ్రద్ధా నాకు పెళ్లవుతోంది.. నాకు సిగ్గేస్తోందంటూ.. అదే సమయంలో ఈ పాట ప్లే కావడంతో శోభిత స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతున్నది. ఈ వీడియోను చూసిన పలువురు శోభితను ప్రశంసించారు. పెళ్లిని బాగా ఎంజాయ్ చేశారని.. సంతోషంగా కనిపిస్తున్నారని పలువురు కామెంట్స్ చేయగా.. సింప్లీ సూపర్బ్ డ్యాన్స్ అంటూ మరికొందరు స్పందించారు. సమంతతో నాగ చైతన్య విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత శోభితతో రిలేషన్‌లో ఉన్నారు. ఈ క్రమంలో ఈ నెల 4న సంప్రదాయబద్ధంగా పెళ్లి చేసుకున్నారు. పెద్దగా సందడి లేకుండా సింపుల్‌గా పెళ్లి చేసుకున్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.

# ఐసీసీ టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో హ్యారీ బ్రూక్




ఐసీసీ టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ రైజింగ్ స్టార్ హ్యారీ బ్రూక్ అగ్రస్థానానికి ఎగబాకాడు. తన సహచర ఆటగాడు జో రూట్‌ను వెనక్కినెట్టి వరల్డ్ నంబర్ వన్ టెస్టు బ్యాటర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌పై సెంచరీ బాది ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపాడు. రూట్ కంటే ఒక్క పాయింటు ఎక్కువ సాధించి టాపర్‌గా నిలిచాడు. రూట్‌కు 897 రేటింగ్ పాయింట్లు కాగా, 25 ఏళ్ల హ్యారీ బ్రూక్ 897 పాయింట్లతో కొనసాగుతున్నాడు.ఈ ఏడాది జులైలో న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ నుంచి జో రూట్ అగ్రస్థానాన్ని అందుకున్నాడు. తన కెరీర్‌లో ఇప్పటివరకు తొమ్మిది సార్లు నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగిన రూట్.. బ్రూక్ రాకతో రెండో స్థానానికి పడిపోయాడు. కాగా, అడిలైడ్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 140 పరుగులతో సత్తాచాటిన ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ ఆరు స్థానాలు ఎగబాకి అయిదో ర్యాంక్‌కు చేరుకున్నాడు. శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 78, 66 పరుగులతో సత్తాచాటిన దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమా మూడు ర్యాంక్‌లు మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో ఉన్నాడు. మూడు, నాలుగు స్థానాల్లో కేన్ విలియమ్సన్, యశస్వీ జైస్వాల్ ఉన్నారు. టాప్-10లో భారత బ్యాటర్లలో జైస్వాల్‌తో పాటు రిషభ్ పంత్ ఉన్నాడు. మూడు స్థానాలు కోల్పోయి తొమ్మిదో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లి ఆరు స్థానాలు కోల్పోయి 20వ ర్యాంక్‌లో నిలిచాడు.పెర్త్ టెస్టులో అజేయ సెంచరీ చేసిన కోహ్లి అడిలైడ్ టెస్టులో 7, 11 పరుగులు చేశాడు. మరోవైపు బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అడిలైడ్ టెస్టులో రాణించిన ప్యాట్ కమిన్స్ నాలుగో స్థానానికి, మిచెల్ స్టార్క్ 11వ స్థానానికి ఎగబాకారు. ఇక టెస్టు ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని కాపాడుకున్నాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ రెండు స్థానాలు ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. కాగా ప్రస్తుత క్రికెట్ ఫ్యాబ్ 4లో భాగమైన ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్, ప్రపంచంలో అత్యుత్తమ ఆటగాడు ఎవరో చెప్పాడు. భారత యువ ఆటగాళ్లైన యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్‌లలలో రూట్ ఒక్కరిని కూడా అత్యుత్తమ ఆటగాడిగా పరిగణించలేదు. అతను తన సహచర ఆటగాడు హ్యారీ బ్రూక్‌ను అత్యుత్తమ ఆటగాడిగా పేర్కొన్నాడు. అతను ప్రపంచంలో అత్యుత్తమ ఆటగాడని ప్రశంసించాడు. 25 ఏళ్ల హ్యారీ బ్రూక్, న్యూజిలాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో రెండు వరుస మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధించాడు. 2022లో క్రికెట్ ప్రపంచంలో అడుగుపెట్టిన అతను 23 మ్యాచ్‌ల్లో 8 శతకాలు సాధించడం విశేషంగా చెప్పవచ్చు. ప్రస్తుతం అతను చాలా మంచి ఫామ్‌లో ఉన్నాడు.రూట్ బ్రూక్ గురించి మాట్లాడుతూ,"ప్రస్తుతానికి హ్యారీ బ్రూక్ ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడు. అతను ఒత్తిడిని తట్టుకుని ఆడే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. మైదానంలో అన్ని వైపులా షాట్లు ఆడుతూ, సిక్స్ కోసం తల మీదుగా స్కూప్ షాట్ అద్భుతంగా ఆడతాడు,"అని పేర్కొన్నాడు.హ్యారీ బ్రూక్ ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో గొప్ప ప్రదర్శన ఇచ్చాడు.మొదటి టెస్టులో అతను 171 పరుగులు చేసి,జట్టు 8 వికెట్లతో విజయాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. రెండో టెస్టులో, మొదటి ఇన్నింగ్స్‌లో 123 పరుగులు చేసి మరో శతకం సాధించిన బ్రూక్, రెండో ఇన్నింగ్స్‌లో 55 పరుగులు చేశాడు, దీంతో ఇంగ్లాండ్ 323 పరుగులతో న్యూజిలాండ్‌ను ఓడించింది.

# బంగ్లాదేశ్‌పై వెస్టిండీస్ ఘన విజయం

## రెండో వన్డేలో వెస్టిండీస్ ఏడు వికెట్ల తేడాతో విజయం



వార్నర్ పార్క్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలో వెస్టిండీస్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో కైవసం చేసుకుంది. బంగ్లాదేశ్‌పై 2014 నుంచి వెస్టిండీస్ వన్డే సిరీస్ గెలవడం ఇదే ప్రథమం. ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి దశాబ్దం తర్వాత బంగ్లాపై వన్డే సిరీస్ విజయాన్ని అందుకుంది. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు విండీస్ వరుసగా 11 వన్డేలు ఓడిపోవడం గమనార్హం. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 45.5 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌటైంది. మహ్మదుల్లా (62బీ 92 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు), తంజిద్ హసన్ (46బీ 33 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు), తంజిమ్ హసన్ షకిబ్ (45బీ 62 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో జేడెన్ సీల్స్ నాలుగు (4/22) వికెట్లు పడగొట్టాడు. మొటియ్ రెండు (2/36), మిండ్లే (1/45), షెఫార్డ్ (1/50), గ్రీవ్స్ (1/44), రోస్టన్ ఛేజ్ (1/18) తలో వికెట్ తీశారు. బంగ్లాదేశ్ 117 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. కానీ మహ్మదుల్లా-తంజిమ్ హసన్ షకిబ్ ఎనిమిదో వికెట్‌కు 92 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వన్డేల్లో బంగ్లాదేశ్‌కు ఎనిమిదో వికెట్‌కు ఇదే అత్యుత్తమ భాగస్వామ్యం. కాగా, అనంతరం ఛేదనకు దిగిన వెస్టిండీస్ 36.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. ఓపెనర్ బ్రాండన్ కింగ్ (82బీ 76 బంతుల్లో, 8 ఫోర్లు, 3 సిక్సర్లు) చెలరేగాడు. ఎవిన్ లూయిస్ (49బీ 62 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు), కార్టీ (45బీ 47 బంతుల్లో, 7 ఫోర్లు) రాణించారు. షై హోప్ (17 నాటౌట్‌బీ 21 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్), రూథర్‌ఫర్డ్ (24 నాటౌట్‌బీ 15 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు) జట్టును విజయతీరాలకు చేర్చాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో నహిద్ రాణా (1/36), రిషద్ హొస్సేన్ (1/53), అఫిఫ్ హొస్సేన్ (1/12) తలో వికెట్ తీశారు. కాగా, సిరీస్‌లో మిగిలిన నామమాత్రపు వన్డే గురువారం జరగనుంది.

# టాప్-30లో చోటు కోల్పోయిన రోహిత్ శర్మ




ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో భారత బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయడంలో విఫలమయ్యారు. ముఖ్యంగా రోహిత్ శర్మ,విరాట్ కోహ్లీ లాంటి ప్రముఖులు అంచనాలను అందుకోలేకపోయారు, దీని ప్రభావం వారి ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌పై స్పష్టంగా కనిపించింది. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం,రోహిత్ శర్మ టాప్-30లో స్థానం దక్కించుకోలేకపోయాడు. ఆరు స్థానాలు దిగజారి 31వ స్థానానికి చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ ఐదు స్థానాలు కోల్పోయి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. యశస్వి జైస్వాల్ నాలుగో స్థానంలో కొనసాగుతుండగా, రిషభ్ పంత్ మూడు స్థానాలు దిగజారి 9వ ర్యాంక్‌కు పడిపోయాడు. శుభ్‌మన్ గిల్ ఒకస్థానం మెరుగుపరుచుకుని 17వ ర్యాంక్‌లో నిలిచాడు, అయితే నితీశ్ కుమార్ రెడ్డి ఆరు స్థానాలు ఎగబాకి 69వ స్థానాన్ని సాధించాడు. ఇంగ్లాండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (898) ఒక్క పాయింట్ తేడాతో జో రూట్ (897)ను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని చేపట్టాడు. భారత్‌తో పింక్ టెస్టులో అద్భుతమైన శతకం బాదిన ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ టాప్-10లో చేరాడు. అతను ఆరు స్థానాలు ఎగబాకి ఐదో స్థానంలో నిలిచాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో జస్‌ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు, కాగా అశ్విన్ ఒక స్థానం డౌన్ ఐదులో, రవీంద్ర జడేజా ఆరో స్థానంలో ఉన్నాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో పెద్దగా మార్పులు జరగలేదు. ఇక, ఆసీస్, భారత్ మధ్య మూడో టెస్టు డిసెంబరు 14న గబ్బా స్టేడియం వేదికగా ప్రారంభంకానుంది.

# చరిత్ర సృష్టించిన నీలం భరద్వాజ్



ఉత్తరాఖండ్‌కు చెందిన 18 ఏళ్ల బ్యాటర్ నీలం భరద్వాజ్ చరిత్ర సృష్టించాడు. లిస్ట్ ఏ లో డబుల్ సెంచరీ చేసిన అతి పిన్న వయస్కురాలిగా నీలమ్ ఇప్పుడు రికార్డు సృష్టించింది. భరద్వాజ్ 137 బంతుల్లో 202 పరుగులు చేశాడు. ఫలితంగా నాగాలాండ్ జట్టుపై ఉత్తరాఖండ్ 259 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ మొత్తం సీనియర్ మహిళల వన్డే కప్ ట్రోఫీలో జరిగింది. నీలమ్ తన ఇన్నింగ్స్‌లో 27 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టింది. ఉత్తరాఖండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 371 పరుగులు చేసింది. నీలమ్ అద్భుత బ్యాటింగ్ ఫలితంగా ఇప్పుడు దిగ్గజ మహిళా క్రికెటర్ల జాబితాలో ఆమె పేరు చేరిపోయింది. ఉత్తరాఖండ్ స్కోరుకు సమాధానంగా నాగాలాండ్ జట్టు మొత్తం 112 పరుగులకే కుప్పకూలింది. భారత వెటరన్ బౌలర్, ఉత్తరాఖండ్ కెప్టెన్ ఏక్తా బిష్త్ అద్భుతంగా బౌలింగ్ చేసి 5 వికెట్లు పడగొట్టింది. ఈ సమయంలో ఆమె ఎకానమీ రేటు 1.40లుగా ఉంది. బిష్త్ కెప్టెన్సీ, నీలమ్ అద్భుత ఇన్నింగ్స్ కారణంగా ఉత్తరాఖండ్ విజయం సాధించింది. భారత మహిళల క్రికెట్‌లో నీలం చరిత్ర సృష్టించింది. ఇంతకుముందు శ్వేతా సెహ్రావత్ లిస్ట్ ఏ లో డబుల్ సెంచరీ చేసిన మొదటి భారతీయ మహిళా బ్యాటర్‌గా నిలిచింది. ఈ సమయంలో ఆమె ఢిల్లీ తరపున ఆడుతున్న సమయంలో 140 బంతుల్లో 242 పరుగులు చేశాడు. నీలం, సెహ్రావత్ వంటి ప్రతిభావంతులైన బ్యాటర్ల పేర్లు కనిపించినందున ఈ సంవత్సరం మహిళల క్రికెట్‌కు పెద్ద విషయం. దీంతో పాటు స్మృతి మంధాన, దిగ్గజం మిథాలీ రాజ్ కూడా డబుల్ సెంచరీలు చేశారు. మంధాన 2013-14లో మహారాష్ట్ర అండర్-19 తరపున ఆడుతున్న సమయంలో గుజరాత్ అండర్-19 జట్టుపై డబుల్ సెంచరీ సాధించింది. 2022లో ఇంగ్లండ్ తరపున మిథాలీ 214 పరుగుల ఇన్నింగ్స్ ఆడింది. భారత మహిళల టెస్టు క్రికెట్‌లో ఇదే అతిపెద్ద ఇన్నింగ్స్.





# ఛాంపియన్స్ ట్రోఫీ 2025 రద్దు చేయండి!



2025 ఛాంపియన్స్ ట్రోఫీ పై పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్‌లో చర్చనీయాంశమయ్యాయి. అతను ఈ టోర్నమెంట్ జరగకూడదని వ్యాఖ్యానించడమే కాకుండా, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు( ముందుగానే ఈ నిర్ణయాన్ని సూచించాడు. లతీఫ్ మాట్లాడుతూ, భారత జట్టు మ్యాచ్‌ల కోసం పాకిస్థాన్‌కు రావడానికి నిరాకరిస్తున్న భయంకరమైన అవకాశం లేదు అని, బీసీసీఐ చర్యకు ఎదురుగా, పిసిబి ముందుగానే ఛాంపియన్స్ ట్రోఫీని రద్దు చేయాలనే నిర్ణయం తీసుకోవాలి అని సూచించారు. గతంలో క్రికెట్‌లోనూ, ఇతర రంగాల్లోనూ పాకిస్థాన్ బలిపశువుగా మారిందని అన్నారు. భారతదేశానికి భిన్నమైన నిర్ణయం తీసుకుంటే, పాకిస్థాన్ తన గౌరవాన్ని నిలుపుకుంటుందని లతీఫ్ పేర్కొన్నారు. వాస్తవానికి ఈ టోర్నమెంట్ పాకిస్థాన్‌లో నిర్వహించాల్సి ఉంది, అయితే భద్రతా కారణాలను ప్రస్తావిస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి తమ జట్టును పాకిస్తాన్‌కు పంపించడాన్ని తిరస్కరించింది. ఐసిసి హైబ్రిడ్ మోడల్‌ని ప్రతిపాదిస్తూ, భారత్ తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడాలని సూచించింది, మిగిలిన టోర్నమెంట్ పాకిస్థాన్‌లో జరుగుతుంది. ఐసిసి, బీసీసీఐకి అనుకూలంగా వ్యవహరించడం వల్లే పాకిస్థాన్ నష్టపోతుందని లతీఫ్ భావించాడు. ఒకసారి పిసిబి ఘాటైన నిర్ణయం తీసుకుంటే, అది క్రికెట్ సమాజానికి బలమైన సంకేతంగా నిలుస్తుంది అని, భవిష్యత్తులో మరింత గౌరవాన్ని తీసుకొస్తుంది అని లతీఫ్ అన్నారు. అయితే ఈరోజున ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ గురించి ఒక నిర్ణయం తీసుకోనుంది. పిసిబి హైబ్రిడ్ మోడల్‌కి ఇప్పటికే అంగీకరించింది, భవిష్యత్‌లో అటువంటి మోడల్స్‌కు సంబంధించి స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతోంది. ఈ మొత్తం పరిణామం క్రికెట్ ప్రపంచంలో పాకిస్థాన్, భారత్ మధ్య ఉన్న రాజకీయ విభేదాలపై కొత్త చర్చను తెరపైకి తెచ్చింది. రషీద్ లతీఫ్ వ్యాఖ్యలు, ఈ టోర్నమెంట్‌పై ముందస్తు నిర్ణయం తీసుకోవడం అవసరం అన్నదాని మీద గట్టి దృష్టిని ఆకర్షించింది.